దాస్యం
వినయ్
భాస్కర్



# పశ్చిమాన
# మరో
# సూర్యుడు

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.sandeshtv.in
SANDESH PLUS



# పశ్చిమాన మరో సూర్యుడు


దాస్యం వినయ్‌భాస్కర్



చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

మన మాట
ప్రతి పదం ప్రజల పక్షం

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

సందేశ్ మీడియా హౌజ్ ప్రచురణ



# ఆదర్శ నాయకుడు వినయన్న

చేసిన సాయం చెప్పుకోకూడదని, అందుకున్న సాయం మరిచిపోకూడదని పెద్దలు అంటారు. ఆ సామెతను నిజం చేసిన నిజమైన నాయకుడు మన దాస్యం వినయ్ భాస్కరన్న. ఈ గుణం చాలా కొద్దిమందిలోనే కనిపిస్తుంది. ప్రచారకాంక్ష పెరుగుతున్న.. చేసిన చిన్న సాయానికే ఫొటోలు దిగి, సోషల్‌మీడియాలో విస్తృతంగా పోస్టులు పెడుతున్న ఈ రోజుల్లో వినయన్న ఆదర్శమూర్తి అనే చెప్పాలి. ఆయన ఎంతమందిని ఆదుకున్నాడో, ఎందరి జీవితాల్లో వెలుగులు నింపాడో నేను అనేకమార్లు ప్రత్యక్షంగా చూశాను. వెనుకాముందు చూడకుండా ఆయన ప్రజల్లోకి వెళ్లే తీరు ఒక్కోసారి ఆందోళనకరంగా ఉంటుంది కూడా. 'నేను ప్రజల కూలీని.. నాకు భయమెందుకే.. అందరూ నా వాళ్లే.. నేను వాళ్లతో ఉండడమే ముఖ్యంగా భావిస్తాను' అంటారు వినయన్న. ప్రజలకు సేవ చేయడమనేది భగవంతుడిచ్చిన అవకాశం. అది మళ్లీ మళ్లీ రావాలని మనం కోరుకోవాలి... అంటాడు. అందుకే వినయన్న 'పశ్చిమాన' వెలుగయ్యాడు. నియోజకవర్గ ప్రజల గుండెల్లో నిలిచిపోయాడు.



వరంగల్ అభివృద్ధిని వినయన్నకు ముందు.. వినయన్న గెలిచిన తర్వాత.. అని విభజించి చెప్పుకోవాల్సిందే. ఎందుకంటే హైదరాబాద్ తరహాలో హనుమకొండ, వరంగల్ ఉండాలని తపన పడిన వినయన్న.. ఆ దిశగా విశేష కృషి చేసి సఫలీకృతులయ్యారు. వినయన్నను భద్రకాళి అమ్మవారితో పాటు దేవదేవులందరూ ఆశీర్వదించి, నిండునూరేళ్లూ ప్రజలకు చేసే అవకాశంతో పాటు శక్తినివ్వాలని కోరుకుంటున్నాను.

- కుంట అనిల్‌కుమార్
మేనేజింగ్ డైరెక్టర్,
సందేశ్‌మీడియా హౌజ్


S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



## దాస్యం వినయ్‌భాస్కర్..

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు పరిచయం అక్కర్లేని పేరు. సూర్యుడు తూర్పున ఉదయిస్తే.. ఆయన పశ్చిమాన వెలుగై నిలుస్తాడు. ప్రభంజనమై ప్రజల కోసం కదులుతాడు. ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటాడు. పేదింట ఏ ఆపద వచ్చినా అప్పటికప్పుడు వాలిపోయి పరిష్కరించనిదే నిద్రపోడు. సోషల్ మీడియాను వాడుకోడు. చేసిన పనిని ప్రచారం చేసుకోడు. ఎస్కార్ట్ కాన్వాయ్ అవసరం లేదంటాడు. ఎవరు పిలిచినా ఆగిపోతాడు. చప్పట్లు కొట్టి పిలిచినా స్పందిస్తాడు. భేషజాలు ఉండవు. తానున్నదే ప్రజల కోసమని.. ప్రజలను ఆదుకోకుండా ఎలా ఉంటానంటాడు.. అందుకే దాస్యం వినయన్న అంటే వరంగల్ పశ్చిమ ప్రజలకు ఒక ధైర్యం... ఒక భరోసా..

పిలిస్తే పలికే నాయకుడు..

నిరంతరం పేదలతో ఉంటాడు..

చేసిన సాయం చెప్పుకోడు..

అసెంబ్లీపై నల్లజెండాను
ఎగరేసిన ఉద్యమకారుడు..

అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తాడు..

కార్మికులు, శ్రామికుల పక్షాన నిలుస్తాడు..

కేసీఆర్ అనుంగు శిష్యుడు,

కేటీఆర్ ప్రియ అనుచరుడు..

కార్పొరేటర్‌గా అడుగేశాడు..

ఐదుసార్లు ఎమ్మెల్యే అయ్యాడు..

పార్లమెంట్ కార్యదర్శిగా,

చీఫ్‌విప్‌గా విధులు నిర్వర్తించాడు.

ప్రజల కూలీని..
ప్రజలకు తిరిగివ్వాల్సిందేనంటాడు..







## ఉద్యమ కెరటం

పరాయిపాలనలో తెలంగాణ బీడుబారిందని, ప్రత్యేకించి ఉమ్మడి వరంగల్ జిల్లా అన్యాయానికి గురైందని గొంతెత్తి నినదించిన ఉద్యమ కెరటం వినయ్‌భాస్కర్. వరంగల్ రాజకీయాల్లో కార్పొరేటర్‌గా అరంగేట్రం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన సోదరుడు ప్రణయ్‌భాస్కర్ మరణానంతరం 1999 శాసనసభ ఎన్నికల్లో స్వతంత్రుడిగానే బరిలో నిలిచారు. అప్పటి పొత్తులో భాగంగా టీడీపీ-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి మార్తినేని ధర్మారెడ్డికి అవకాశం ఇవ్వడంతో నియోజకవర్గ ప్రజలు, అనుయాయుల సూచనతో పోటీ చేశారు. అయితే 19వేల ఓట్ల తేడాతో విజయానికి దూరమయ్యారు. తదుపరి 2004లోనూ స్వతంత్రుడిగానే పోటీ చేసి 3వేల ఓట్ల తేడాతో అవకాశం కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత వరుస ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున బరిలో నిలిచి గెలుస్తూ వచ్చారు.



స్వతంత్రుడిగా బరిలో నిలిచినా తెలంగాణ రాష్ట్ర సాధన కాంక్ష ఆయన్ని బలమైన ఉద్యమకారుడిగా రూపొందించింది. వరంగల్‌లో ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రతి ఒక్కరిని తెలంగాణ సాధన బాట పట్టించిన భాస్కరుడు దాస్యం వినయ్ అన్న. రాష్ట్ర అసెంబ్లీపై నల్ల జెండాను ఎగురవేసిన ధీరుడు వినయన్న. ఉమ్మడి జిల్లాలో గులాబీ జెండా రెపరెపలకు కారణమయ్యాడన్నది అందరికీ తెలిసిన అంశం.









S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది





## కేసీఆర్ మాటే శిరోధార్యం

ఉద్యమనాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపును శిరోధార్యంగా భావించి ఉద్యమాన్ని ఎప్పుడూ కాకమీదుంచాడు. నిరంతర దీక్షలు, ఆందోళనలు, మానవహారాలు, కళాకారుల ప్రదర్శనలు.. ఒక్కటేమిటి?.. జిల్లాలో గులాబీజెండాల రెపరెపలకు ఆయువై నిలిచాడు. అందుకే తెలంగాణ వచ్చాక వినయ్‌భాస్కర్‌ను కేసీఆర్ వదలలేదు. వరంగల్‌కు ఐకాన్‌గా నిలిపాడు. కేటీఆర్ రాముడల్లే అన్ని విషయాల్లో అండగా ఉన్నాడు. వినయ్‌భాస్కర్ ఏ అభివృద్ధి పని కోరినా కాదనకుండా చేసిపెట్టాడు. ఆ విశ్వాసమే వినయన్నను ప్రభుత్వ చీఫ్‌విప్‌ను చేసింది. పార్లమెంటరీ కార్యదర్శిని చేసింది. మంత్రి పదవి దక్కకపోయినా ఆ స్థాయి ప్రాధాన్యతను అన్ని వేళల్లో ఇచ్చింది. 2022లో పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా అవకాశం వరించింది.



# అభివృద్ధి కోసం తపన

రాష్ట్రంలో హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాల తర్వాత అంతటి ప్రాధాన్యం ఉన్న చారిత్రక నగరం... వరంగల్-హన్మకొండ-కాజిపేట... ఇది ట్రైసిటీ కూడా. కోటలు, గొలుసుకట్టు చెరువులు, దేవాలయాలు, వేయి స్తంభాల గుడి, భద్రకాళి అమ్మవారి ఆలయం, ప్రపంచంలోనే మూడో ప్రసిద్ధి గాంచిన దర్గా ఉన్న విశేష ప్రాంతమిది. హైదరాబాద్ మాదిరే ఈ నగరం ప్లాన్డ్‌గా ఉండాలన్నది వినయన్న కల.. ఆశయం కూడా. ఆ విషయమే కేసీఆర్‌తో పదేపదే ప్రస్తావించారు. ముఖ్యమంత్రి అయిన వెంటనే ఒక్క రోజు పర్యటనకు వరంగల్ జిల్లాకు వచ్చిన కేసీఆర్.. పట్టణాన్ని కలియదిరిగారు. అనేక బస్తీలను కాలినడకన పర్యటించారు. ఒక్క రోజు పర్యటన కాస్తా మూడు రోజులకు విస్తరించి జిల్లాను సమగ్రంగా పరిశీలించారు కేసీఆర్. ఒక్కసారి పనులు చేపడితే రూపురేఖలే మారిపోవాలన్న తలంపుతో, ప్రతి బస్తీని ఎలా మార్చాలన్న కేసీఆర్ ఆదేశాలతో.. సమగ్ర అభివృద్ధికి నిపుణులతో కలిసి వినయన్న ప్రణాళిక రూపొందించారు. ప్రతి బస్తీలో మురుగుకాలువ నిర్మాణం, సీసీ రోడ్లు, పాడైన స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ పోల్స్, ఇంటింటికీ తాగునీరందించేందుకు మిషన్ భగీరథ పనులు.. ఒక్కటేమిటి.. బస్తీల స్వరూపమే మార్చేశారు వినయ్‌భాస్కర్. అంతే కాదు. ప్రతి బస్తీలో ఉండే పేదలకు అర్హతను బట్టి పింఛను, ఉపాధి సాయం కల్పించారు. ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేశారు. వరంగల్‌కు ముఖద్వారం కాజీపేటలో ఎప్పుడో నిర్మించి, శిథిలమైన ఫ్లైఓవర్ స్థానంలో కొత్త ఫ్లైఓవర్‌ను నిర్మింపజేశారు. పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా ప్రతి నెలా ఏడు కోట్ల రూపాయలు వెచ్చించి నగరంలోని అనేక సమస్యలకు పరిష్కారం చూపారు. వరంగల్ నగరంలో జనాభాకు అనుగుణంగా మార్కెట్‌లు లేవు. అందుకే తొలుత కాజీపేటలోని పురాతన మీట్ మార్కెట్‌ను పునరుద్ధరించి సమీకృత మార్కెట్‌గా తీర్చిదిద్దారు. పది వేల జనాభాకు ఒక ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ఏర్పాటు చేయించారు.











S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది










## ఎడ్యుకేషన్ హబ్‌గా వరంగల్

కాకతీయ యూనివర్సిటీతో పాటు అనేక ప్రైవేటు విద్యాసంస్థలున్న వరంగల్‌కు ఒక మెడికల్ యూనివర్సిటీ ఉండాలన్న లక్ష్యంతో కాళోజీ హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేయించారు దాస్యం వినయ్‌భాస్కర్. దాంతో పాటే అగ్రికల్చర్ కాలేజీని, సైనిక్‌స్కూల్‌ను ఏర్పాటు చేసేలా కేసీఆర్‌ను ఒప్పించారు. ఇక్కడి అసంఖ్యాక నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించాలని కేటీఆర్‌ను కోరి తెలంగాణ అకడమిక్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సెంటర్‌ను ఏర్పాటు చేయించారు.



# మళ్లీ వరద ముంచెత్తకుండా చర్యలు

ఒకే రోజు ఏడాది వర్షపాతం కురిసినపుడు నగర ప్రజలు వరదతో ఉక్కిరిబిక్కిరయ్యారు. ఏళ్ల తరబడి నాలాలపై కబ్జాలు, అక్రమ నిర్మాణాలు, నాలాలకు రిటెయినింగ్ వాల్ లేకపోవడం తదితర కారణాలతో ఈ సమస్య ఏర్పడిందన్నది వాస్తవం. మళ్లీ ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదనే ఉద్దేశ్యంతో, శాశ్వత పరిష్కారం చూపాలన్న ధ్యేయంతో వినయన్న.. అప్పటికప్పుడు కేటీఆర్‌ను రప్పించారు. నగరంలో పర్యటింపజేసి వరద బాధితులకు తక్షణ సాయాన్ని అందించేలా చేశారు. నాలాలపై ఆక్రమణలు తొలగింపజేయించారు. పూడిక తీయించారు. ఎంతటి వరద వచ్చినా మళ్లీ సమస్య రాకూడదన్న ప్రణాళికతో నాలాలను విశాలం చేశారు. దానికి ఇరువైపులా రిటెయినింగ్ వాల్ నిర్మించారు. వినయన్న ముందుచూపుకు మెచ్చుకున్న కేటీఆర్.. ప్రజల కోసం పరితపించే నీలాంటి నాయకులే ఈ దేశానికి అవసరమని ప్రశంసించారు.








S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

# ఆటోలకు అడ్డాలు, హమాలీలకు కార్డులు

ట్రైసిటీలో వేలాది ఆటోలున్నాయి. నగరంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లేందుకు ఆటోలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయి. అయితే ఆటోవాలాల సంక్షేమం చూసిన వారు ఇంతకుముందెవరూ లేరనే చెప్పాలి. ఒక్క మాటలో చెప్పాలంటే వాళ్లను పట్టించుకున్న వాళ్లు లేరు. పైగా పోలీసులు ఎక్కడ ఆటో కనపడినా చలాన్లతో ఇబ్బందులు పెట్టారు. ఇకపై ఏ ఆటో డ్రైవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో వినయ్‌భాస్కర్ వారి కోసం ఎక్కడికక్కడ ఆటోస్టాండ్‌లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయించాడు. అంతే కాకుండా.. పట్టణంలో వేలాదిగా ఉన్న హమాలీ కార్మికులందరికీ లేబర్‌కార్డులు ఇప్పించాడు. వారికి ఏ ప్రమాదం జరిగినా ఆ కార్డు వల్ల ప్రయోజనం కలిగే అవకాశం ఉంటుంది. వీధివ్యాపారులకు అండగా నిలిచి వారి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు వినయన్న.







## ప్రజల కూలీ వినయన్న

వినయన్న ఎన్నడూ నేతగా ప్రకటించుకోలేదు. ప్రజల కూలీగానే చెప్పుకున్నాడు. ప్రజలకు సేవకుడిగా గెలిచానని, సేవ చేస్తూనే ఉంటానని అంటాడు. పేదలు కష్టాల్లో ఉన్నారంటే చూడలేడు. అప్పటికప్పుడు కావాల్సిన తక్షణ సాయాన్ని అందించి, తదుపరి జీవితం నిలబెట్టడానికి అవసరమైన చర్యలు చేపడతాడు. తాను అందుబాటులో లేకుంటే అనుయాయులను పంపిస్తాడు.

నా నియోజకవర్గ ప్రజలు సంతోషంగా లేకుంటే నేనెలా నిద్రపోగలను? వారు సంతోషంగా ఉంటేనే నేను ప్రశాంతంగా ఉంటానని అనేక సందర్భాల్లో చెప్పిన వినయ్‌భాస్కర్.. ఇప్పటి వరకు అనేకమార్లు ప్రజలతో ముఖాముఖి అయ్యారు. వందలాది మందికి ఆహారభద్రత కార్డులిప్పించారు. అర్హులైన వారందరికీ పింఛన్లు అందజేశారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను అలాట్ చేయించారు. అన్ని వీధులకు సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మించారు.

ప్రజలతో ముఖాముఖి, అడ్డాలలో ములాఖత్, అపార్ట్‌మెంట్ దర్శన్, వార్డు దర్శన్ పేరుతో నిరంతరం కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు చేరువయ్యాడు వినయన్న. వరదలు వచ్చినపుడు జేసీబీలో వెళ్లి స్వయంగా రక్షణ చర్యలు చేపట్టి ఆపద్బాంధవుడిగా నిలిచారు.









tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

## టూరిజం హబ్‌గా..

ఉమ్మడి వరంగల్ జిల్లా అనేక ఆలయాల సమూహం. దీన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలన్న తలంపుతో నగరంలోని అనేక ఆలయాలను మెరుగుపర్చారు. జైనుల కోరిక మేరకు పద్మాక్షిగుట్టపై జైన మందిరం నిర్మింపజేశారు. ప్రపంచవ్యాప్తంగా గల జైనులందరూ ఈ ఆలయాన్ని సందర్శించే అవకాశం ఉండడంతో అనువైన వసతి కల్పించారు. 32 వేల చదరపు అడుగుల వైశాల్యంతో ప్రజాకవి కాళోజీ క్షేత్రం పేరిట కల్చరల్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. మొత్తమ్మీద వరంగల్ అభివృద్ధిని వినయ్‌భాస్కర్ ఎమ్మెల్యే అవడానికి ముందు.. తర్వాత అని స్పష్టంగా విభజించి చెప్పొచ్చు.





# ప్రజలకు తిరిగివ్వాల్సిందే..



ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల సహకారం వల్లే ఇంతటివాడిని అయ్యానంటారు వినయన్న. అందరికీ పేరుపేరునా రుణపడే ఉంటానంటారు. అందుకే ఎవరికి ఏ అవసరం వచ్చినా ముందూవెనుకా ఆలోచించకుండా వారి వద్దకు వెళ్తానంటాడు. కరోనా సమయంలో పేదల కోసం 42వేల కిట్ల సామగ్రి అందించారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులకూ సాయమందించారు. కొవిడ్ బాధితులున్న ప్రాంతాలకు వెళ్లి భరోసా ఇచ్చారు.

కరోనా సమయంలో చేసిన సాయం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. ఎందుకంటే దాదాపు 60 రోజుల పాటు నియోజకవర్గ పరిధిలోని అన్ని ఫంక్షన్‌హాళ్లను ఎంగేజ్ చేసుకుని అక్కడ భోజన ఏర్పాటు చేశారు దాస్యం వినయ్‌భాస్కర్. ఈ సమయంలో జీతాలు లేని ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు, కళాకారులు, జర్నలిస్టులకు కొంత ఆర్థిక సహాయంతో పాటు నెలనెలా నిత్యావసర సరుకులు అందజేశారు. రోజువారీ కూలీలకు సరుకులతో పాటు, ఖర్చుల నిమిత్తం డబ్బు అందజేసి ఆదుకున్నారు. దాస్యం వినయ్ భాస్కర్ (డీవీబీ) టీమ్ వాడవాడలా, ఇంటింటికీ తిరిగి అవసరమైన వారిని గుర్తించి సాయం అందేలా చేసింది. ఆపదలో ఉన్నవారెవరూ, ఇబ్బంది పడుతున్నవారెవరూ ఆకలికి అలమటించరాదనే ఈ నిర్ణయం తీసుకున్నారు.



## నిరుపేదల ఇంట

శుభకార్యానికీ కష్టమే. అనుకోని ఘటన జరిగితే అవస్థలే. ఇలాంటి పరిస్థితులు ఎక్కడ ఉన్నా కార్యకర్తల ద్వారా తెలుసుకుని వారికి తక్షణమే సాయం అందేలా చర్యలు తీసుకుంటారు వినయన్న. అంతలా జనంలో కలిసిపోతారు కాబట్టే.. ఎక్కడికి వెళ్లినా ఎస్కార్ట్ వాహనాన్ని వెంట తీసుకెళ్లడు. ఎస్కార్ట్ ఉంటే ప్రజలు దగ్గరకు రావడానికి ఇబ్బంది పడతరు. ప్రజలు కలవడానికి ఇబ్బంది పడకూడదని భావిస్తారు వినయ్‌భాస్కర్. అందుకే దారెంట వెళ్తుంటే ఎవరు పిలిచినా స్పందిస్తాడు. చప్పట్లు కొట్టినా ఆగి ఏమిటని అడిగి తెలుసుకుంటారు. తన నియోజకవర్గంలో అందుబాటులో ఉండేందుకే ప్రాధాన్యమిస్తారు. అందుకే దాస్యం అంటే ధైర్యం, భరోసా.. అని ప్రజలు నమ్మడం అతిశయోక్తి కాదు కదా..












## చేస్తాడు కానీ.. అసలే చెప్పుకోడు

సేవా కార్యక్రమాల నుంచే రాజకీయాల్లోకి వచ్చిన వినయన్న.. చేసిన సాయం గురించి ఎక్కడా చెప్పుకోడు. సోషల్‌మీడియాలోనూ పోస్ట్ చేయొద్దంటాడు. కుడిచేత్తో చేసిన సాయం ఎడమచేతికి తెలియకూడదని అంటాడు. కార్మికులు, చిరు వ్యాపారులు, రోజువారీ కూలీలు... దాదాపు అందరూ వినయన్న సాయం పొందినవారేనని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఏ సంతోషం వచ్చినా, కష్టం వచ్చినా వారు వినయన్నకు చెప్పుకునేందుకే ఇష్టపడతారు. కులం లేదు.. మతం లేదు.. వర్గ విభేదం అసలే లేదు. అందరూ నా వాళ్లే అనుకుని అనేక సేవా కార్యక్రమాలు చేసినందుకే వినయన్న అందరివాడయ్యాడని చెప్పాలి.

చదువుకోలేని బీద విద్యార్థులకు చదువుకునేందుకు అవసరమైన సాయం చేసి అనంతరం వారు నిలదొక్కుకునేలా చేశారు. స్పోర్ట్స్ పట్ల ఉత్సాహం ఉన్నవారెవరూ నిరాశపడకూడదనే ఉద్దేశ్యంతో కోచ్‌లను ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించారు.




S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది




## పొదుపుతో ఆటో కార్మికుల జీవితాల్లో వెలుగులు

ఆటోకార్మికులకు ఉన్నట్టుండి ఏమైనా జరిగితే కుటుంబాలు అన్యాయమైపోతాయనే వేదనతో వారి భవిష్యత్తుకు త్రిచక్ర పొదుపు పరపతి సంఘాన్ని ఏర్పాటు చేయించారు. నెలనెలా ప్రతి ఆటోడ్రైవర్ కొంత పొదుపు చేసి దాచుకునేలా డీసీసీబీ బ్యాంకుతో ఒప్పందం కుదిర్చాడు. ఆ డబ్బు వారి పిల్లల పెళ్లిళ్లకు, చదువులకు ఉపయోగపడుతున్నపుడు వినయన్న ముందుచూపు ఎంతమేలు చేసిందో అనేక కుటుంబాలు సంబరపడడమే కాదు.. వారి కళ్లు చెమర్చడం అందరికీ దాదాపు అందరికీ అనుభవంలోకి వచ్చిన విషయమే.

ఇక రోజువారీ కూలీలు, పలు వృత్తుల్లో ఉన్న కార్మికులకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో 50వేల మందికి కార్మికశాఖ గుర్తింపుకార్డులు (లేబర్ కార్డులు) ఇప్పించారు. దీనికి అవసరమయ్యే చార్జీలను ఎవరి దగ్గరా వసూలు చేయకుండా వినయన్న తన సొంత డబ్బును వినియోగించడం విశేషం. నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి స్థలం ఇప్పించడమే కాకుండా ఇంటి నిర్మాణానికి సాయం చేశారు. వందలాది మంది మహిళలకు కుట్లు అల్లికలపై శిక్షణ ఇప్పించి ఇతర ఫౌండేషన్‌ల సహకారంతో వారికి కుట్టుమిషన్లను అందజేశారు. ఉద్యమకారులకు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందజేశారు.









**ఉమ్మడి** వరంగల్ జిల్లాలోని నిరుద్యోగులు ఉద్యోగం సంపాదించాలనే లక్ష్యంతో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 ఉద్యోగాలకే కాకుండా టీచర్ ఉద్యోగాలు, కానిస్టేబుల్ పోస్టులకు అర్హత పొందేలా నెలల తరబడి ఉచిత శిక్షణ ఇప్పించారు. పొద్దున్నే క్లాసులకు రావాలి కనుక మధ్యాహ్న భోజనం తెచ్చుకోవడంలో ఇబ్బంది పడితే చదువుకు ఆటంకం కలుగుతుందనే ఉద్దేశ్యంతో వినయన్న సొంత ఖర్చులతో భోజనం కూడా పెట్టించాడు.

ఆటలను ప్రోత్సహించేందుకు డివిజన్ల వారీగా పోటీలు పెట్టి నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల వల్ల జిల్లాలో అనేకమంది స్పోర్ట్స్ వల్ల ఆసక్తి చూపడం విశేషం.


S tv SANDESH ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



**ఒకేసారి** కుంభవృష్టి కురిస్తేనే తట్టుకోలేము. అలాంటిది ఏడాది పాటు కురిసేంత వాన..
ఒకేరాత్రి కురిస్తే ఎంత బీభత్సంగా ఉంటుందో ఊహించుకోవడానికే భయంగా ఉంటుంది. ఆ భయం హనుమకొండ వాసులకు అనుభవంలోకి వచ్చింది. ఇళ్లు, రోడ్లు.. అన్నీ నదుల్లా తలపించాయి. అలాంటపుడు అనేక మంది నిరాశ్రయులయ్యారు, నీళ్లలో చిక్కుకుపోయారు. వారిని జేసీబీల ద్వారా, టిప్పర్ల ద్వారా బయటకు తీసుకువచ్చి ఎత్తయిన ప్రాంతాల్లో ఉన్న ఫంక్షన్‌హాళ్లలో ఆశ్రయమిచ్చి వారికి వరద తగ్గే వరకు భోజనం పెట్టించారు. బట్టలు, చెద్దర్లు అందజేశాడు. సర్వం కోల్పోయామనే భయం తొలగించి మళ్లీ మామూలు పరిస్థితులు వస్తాయని భరోసా ఇచ్చాడు. ఈ సమయంలో వేలాది మందికి వినయన్న అండగా నిలవడం అందరికీ అనుభవమే.



**ఎవరైనా ఆపదలో ఉంటే** అనుచరుల ద్వారా తెలుసుకుని సాయం అందజేస్తాడు. అనుచరులు, కార్యకర్తలు, తనకు తెలిసిన వారికి ఆపద వస్తే.. ఆస్పత్రిలో చేరితే వారు సహాయం అడగకపోయినా తానే వెళ్లి అవసరమైన సాయం అందించి అభయమిస్తాడు. ఎవరు ఏ పార్టీ వారనే వివక్ష ఎన్నడూ చూపలేదు. అర్హులైతే చాలని.. వారిని గుర్తించి దళితబంధు, బీసీ బంధు పథకం వర్తింపజేశాడు. పేదింటి ఆడబిడ్డల వివాహానికి వర్తింపజేసిన కల్యాణలక్ష్మి, వైద్యసేవలకు సాయపడే సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల్లో రాష్ట్రంలోనే అత్యధిక చెక్కులు అందజేసిన నియోజకవర్గం ఏదంటే... అది వరంగల్ పశ్చిమ నియోజకవర్గమే. అందుకే దాస్యం వినయన్న అంటే అందరికీ అభిమానమే.













## బాల్యం.. కుటుంబం

పశ్చిమాన ప్రభంజనమైన మన దాస్యం వినయ్‌భాస్కర్ తల్లిదండ్రులు రంగయ్య-శిలోత్రి దేవి. వరంగల్ జిల్లా పరకాలలో 22 నవంబర్ 1964న జన్మించాడు. హైదరాబాద్‌లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో ఇంటర్మీడియట్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ పూర్తి చేశారు. వినయ్‌భాస్కర్ సతీమణి రేవతి. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. పుట్టింది పరకాలలోనే అయినా వడ్డేపల్లి ప్రాంత ప్రజలకు ముద్దుబిడ్డగా మారాడు.

## రాజకీయ జీవితం

కార్పొరేటర్‌గా రాజకీయ జీవితం మొదలుపెట్టిన వినయ్‌భాస్కర్.. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి కొండపల్లి దయాసాగర్‌ను ఓడించి6684 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు డిమాండ్‌తో కేసీఆర్ టీఆర్ఎస్ ఎమ్మెల్యేల రాజీనామాకు పిలుపునివ్వడంతో 2010లో మళ్లీ ఉప ఎన్నికలు వచ్చాయి. అదే సంవత్సరం వినయ్‌భాస్కర్ మళ్లీ అదే అభ్యర్థిపై 67వేల పైచిలుకు మెజారిటీతో గెలుపొందారు.





# రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ కోసం అనేక ఉద్యమాలు

కాజీపేటలో రైల్వే వ్యాగన్ కర్మాగారం కోసం అలుపెరగని పోరాటం చేశారు దాస్యం వినయన్న. నాలుగు దశాబ్దాల నినాదంగా మారిన డిమాండ్ అయిన ఈ అంశంపై ఆయన అనేకమార్లు ఉద్యమించారు. ఆంధ్రప్రదేశ్‌ను విభజించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన సమయంలో ఇచ్చిన హామీలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆయన ధ్వజమెత్తారు. పైగా ప్రధాని నరేంద్రమోదీ.. తెలంగాణ ఏర్పాటు సందర్భాన్ని కించపరిచేలా మాట్లాడారంటూ మండిపడిన ఎమ్మెల్యే కూడా ఆయనే కావడం విశేషమని చెప్పవచ్చు. తెలంగాణకు గుండెకాయ లాంటి వరంగల్‌లో చైతన్యబావుటా అయిన దాస్యం వినయ్‌భాస్కర్.. ఈ ప్రాంత ప్రజల మేలు కోసం ఎలుగెత్తని అంశమే లేదని చెప్పాలి. రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ కోసం ఆయన అనేకమార్లు ధర్నా చేశారు. వరంగల్ పట్టణం నుంచే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మికులు, హమాలీలు, ఆటోడ్రైవర్లు, రోజువారీ కూలీలు, విద్యార్థులు, నాయకులు వేలాది మంది ఆయనకు మద్దతుగా బైఠాయించి నినదించారు.

రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం 155 ఎకరాల భూమిని రైల్వే విభాగం పేరిట రిజిస్ట్రేషన్ చేయించినా రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం సహకరించడం లేదని కేంద్ర ప్రభుత్వం బద్‌నాం చేయడంపైనా ఆయన మండిపడ్డారు. చేతగాని కేంద్ర మంత్రులు ఈ అంశంపై ప్రధానిని, రైల్వే మంత్రిని నిలదీయాలని ఆయన సూచించారు. లేదంటే తామే ఢిల్లీ వెళ్లి నిరసన చేపడతామనీ హెచ్చరించారు. వెంటనే నిధులివ్వకపోతే రైల్వే జీఎంల కార్యాలయాల ఎదుట ఆందోళనకు పిలుపునిచ్చారు. వినయన్న ఆందోళనల ఫలితంగా కేంద్రం రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం గమనార్హం.





stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

# సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ కోసం అలుపెరగని పోరాటం



గిరిజనులు ఎక్కువగా నివసించే ప్రాంతమైన ములుగు నియోజకవర్గంలో గిరిజన యూనివర్సిటీని కేంద్రం ఏర్పాటు చేయాలనీ ఆయన పట్టుబట్టారు. కేంద్రం తాత్సారంపై చాలాసార్లు తప్పుబట్టారు. తెలంగాణ అవసరాలను విభజన చట్టంలో పట్టుబట్టి పొందుపరిచేలా చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రభుత్వాన్ని కూలదోయాలని కేంద్రం కుట్రపన్నిందని, అందుకు అనుగుణంగానే సోషల్‌మీడియా ద్వారా దుష్ప్రచారం చేసిందని ఆయన పలుమార్లు మండిపడ్డారు. హైదరాబాద్ తర్వాత అంతటి స్థాయిలో అభివృద్ధి చెందుతున్న వరంగల్‌పై కేసీఆర్ దృష్టిసారిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం చిన్నచూపు చూస్తోందని పలు వేదికలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎడ్యుకేషన్ హబ్‌గా విలసిల్లాలనే ప్రజల కాంక్షను నిర్లక్ష్యం చేయడంపై రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులను ఆయన ఎద్దేవా చేశారు. ఆ ఆందోళనలు, కేసీఆర్ ప్రభుత్వం చొరవ వల్ల చివరకు సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ పర్యవేక్షణలో జకారంలో 'సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ' ఏర్పాటుకు ప్రభుత్వం దిగి వచ్చింది. ఈ వర్సిటీలో ప్రస్తుతం డిగ్రీ కోర్సులు కొనసాగుతున్నవి.



## పచ్చదనానికి ప్రాధాన్యం



పెరుగుతున్న పట్టణీకరణ, కాలుష్యానికి అనుగుణంగా అదే స్థాయిలో మొక్కలను విరివిగా నాటాలని, లేదంటే మున్ముందు మనకు ఆక్సిజన్ లభించడం కష్టమని భావించిన 'పశ్చిమ' ప్రజల మనిషి దాస్యం వినయన్న.. హరితహారం కార్యక్రమాన్ని అందరి పండుగలా నిర్వహించారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తలా ఒక మొక్క నాటేలా ఉద్యమంలా నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు సందర్భంగా రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ పిలుపు మేరకు ఒకే రోజు లక్షలాది మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. విద్యార్థులు మొదలుకొని అన్ని రంగాల ప్రజలను భాగస్వాములను చేసి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పచ్చదనం పెంపొందించేందుకు ఆయన నడుం బిగించి విజయవంతం చేశారు. ప్రతి మనిషికి ఐదు చెట్లు ఉంటేనే భవిష్యత్‌లో మనుగడ సుసాధ్యం అవుతుందని భావించే వినయన్న ప్రకృతి ప్రేమికుడు కావడం వల్లే వరంగల్ పట్టణంలో చేకూరిందని చెప్పవచ్చు.



## బయ్యారం ఉక్కు.. వరంగల్ హక్కు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐరన్ ఓర్ అందుబాటులో ఉన్న బయ్యారంలో ఇనుప ఖనిజాన్ని ప్రాసెసింగ్ చేసేందుకు ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఎన్నో ఏళ్లుగా ఉంది. ప్రతీసారి దీని ప్రస్తావన వస్తున్నదే తప్ప అడుగు ముందుకు పడలేదు. దేన్నయినా సాధించేందుకు వెనుకడుగు వేయని, గమ్యాన్ని ముద్దాడే వరకు పోరాటం చేసే పోరుగల్లు ఓరుగల్లు ప్రజలు దీని కోసమూ ఉద్యమించారు. ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకపోతే రాష్ట్రంలో కేంద్ర మంత్రులను తిరగనివ్వబోమని హెచ్చరించారు. అనేకమార్లు నిరసన, ఆగ్రహం, రాస్తారోకో, ఉద్యమాలు చేపట్టిన దాస్యం వినయన్న.. ప్రజలను ఈ పోరాటంలో భాగస్వాములను చేయడంలో సఫలీకృతులయ్యారు. కానీ ప్రజల ఆశలను నీరు గార్చుతూ కేంద్రం.. ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు సాధ్యం కాదని తేల్చేసింది. అయినా తమ ఆశ చావలేదని, కొంత విరామమిచ్చి అయినా దీనిపై పోరాడుతామని వినయ్‌భాస్కర్ స్పష్టం చేశారు. బయ్యారం ఉక్కువ వరంగల్ బిడ్డల హక్కని నినదించారు.


S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



# కరోనా వేళ ఆపన్న హస్తం

కరోనా మహమ్మారి అనేక మందిని పొట్టనపెట్టుకుంది. ఎంతో మందిని నిరాశ్రయులను చేసింది. ఉన్నట్టుండి కేంద్ర ప్రభుత్వం లాక్‌డౌన్ ప్రకటించడంతో వలసజీవులు తమ స్వస్థలాలకు వెళ్లేందుకు పడరాని పాట్లు పడ్డారు. ప్రయాణానికి రైలో, బస్సో, లారీనో దొరకడమే గగనమైన చోట తినడానికి తిండి దొరక్క అనేక అవస్థలు పడ్డారు. కనీవినీ ఎరుగని ఈ విపత్కర పరిస్థితిలో ఎవరూ తిండి దొరక్క అలమటించకూడదనే ఉద్దేశ్యంతో దారెంట వెళుతున్న వారికి ఆహారం అందించే ఏర్పాట్లు చేపట్టారు. కాజీపేట, వరంగల్ రైల్వేస్టేషన్లలో ప్రయాణికులకు బ్రెడ్, అరటిపండ్లు, వాటర్‌బాటిళ్లు, బిస్కట్‌లు.. ఇలా అందుబాటులో ఉన్నవాటిని వారికి అందజేశారు. ఆగిన ప్రతి రైలులో తమ వలంటీర్ల ద్వారా వారికి అందేలా చేశారు. అలాగే బస్‌స్టేషన్లలో, ప్రైవేటు వాహనాల్లో వెళుతున్న వారి యోగక్షేమాలు అడిగి అవసరమైన సహాయం అందజేశారు. ప్రయాణంలో ఉన్నవారికి తమ గమ్యం చేరేవరకు అవసరమైన సరంజామా ఇచ్చి ఆదుకున్నారు.

కరోనా బారిన పడి భయాందోళనకు గురైన వారిని సమాజం అప్పుడు దాదాపు వెలివేసినంత పని చేసింది. ఆ సమయంలో దాస్యం వినయ్ భాస్కర్ (డీవీబీ) టీం సభ్యులతో పాటు వినయన్న వారికి బలవర్ధకమైన ఆహారం, పండ్లు అందజేసి.. బాగవుతుందని భరోసా ఇచ్చారు. ఎక్కడికక్కడ ఎవరికి అవసరమైన మందులను వారికి అందేలా వైద్యులతో మాట్లాడి అందుబాటులో ఉంచారు. డబ్బులు పెట్టినా దొరకడం గగనమైన రెమిడెసివిర్ ఇంజక్షన్‌లను తెప్పించి అందరికీ అందరికీ అందజేశారు. అందుబాటులో ఉన్న వైద్యం అందించి అందరి ప్రాణాలను కాపాడాలని ఆయన తపించిపోయారు. బాధితుల ఇళ్లకు వెళ్లి.. నేనున్నా.. అధైర్య పడకండి. తొందరలోనే కోలుకుంటారని కొండంత ధైర్యమిచ్చి పెద్దన్న పాత్రను పోషించారు.



## హలో ఎమ్మెల్యే..




ఎమ్మెల్యేను కలవడం కష్టం.. ఆయన మన మాట వింటారా?... ఇలాంటి మాటలే వినపడకూడదంటాడాయన. అందుకే తన ఫోన్ నంబర్‌ను ప్రజలందరికీ అందించి 'హలో ఎమ్మెల్యే' పేరిట ఫోన్-ఇన్ కార్యక్రమాన్ని పలుమార్లు నిర్వహించారు. తన దగ్గరకు రాలేని వారికి, తనను కలిసేందుకు అవకాశం రాని వారికి ఈ ఫోన్-ఇన్ సదుపాయం కల్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏ వీధిలో, ఏ కాలనీలో ఏ సమస్య ఉన్నా ఫోన్ చేసి చెప్పడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. చాలా మంది ఫోన్ చేసినపుడు ఫలానా ప్రాంతం, ఫలానా సమస్య అని వినయన్నే ముందు చెప్పినపుడు ఆయా ప్రాంతాల వారు ఆశ్చర్యపోవడం చాలా మందికి ఎరుకే. ఎందుకంటే వినయన్నకు ప్రతి వీధి తెలుసు. ఎక్కడ సమస్య ఉందో తెలుసు. అనుక్షణం ఆయా సమస్యల పరిష్కారానికి పాటుపడే వినయన్న ఎక్కువగా ప్రజల మధ్య ఉండడమే వల్లే ఈ అవగాహన సాధ్యమైందని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదనుకుంటా.

ఫోన్-ఇన్ కార్యక్రమంలో వినయన్నకు ప్రాంత సమస్యలే కాకుండా వర్గ వైరి సమస్యలు, వ్యక్తిగత సమస్యలపైనా ఫోన్‌కాల్స్ వచ్చేవి. సమస్య ఎలాంటిదయినా.. మనమున్నదే పరిష్కరించడానికంటూ ఆయన ముందుకెళ్లడం అందరికీ అనుభవంలో ఉన్నదే.

తండ్రి లేకనో, తల్లిదండ్రులు లేకనో పిల్లలు బతికేందుకు, చదువుకునేందుకు అవస్థలు పడితే వినయన్న వారిని చేరదీసి అవసరమైన సాయం అందించేవారు. చదువులు మధ్యలో ఆగిపోకూడదని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తారు. అలాగే తమను సాకడానికి ఎవరూ లేని వృద్ధులను చేరదీసి వారికి భవిష్యత్తు పట్ల భరోసా కల్పించారు. ఇలాంటి వందలాది మంది వృద్ధుల ఆశీర్వాదం వినయన్నను ఎప్పుడూ కాపాడుతుంటుందని చెప్పాలి.






S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

## మార్నింగ్ వాక్‌తో ప్రజల చెంతకు

మార్నింగ్ వాక్ వల్ల తనొక్కడికే మేలు జరుగుతుందని, అదే ప్రజల కోసం చేస్తే నియోజకవర్గవ్యాప్తంగా ప్రజలందరికీ మేలు కలుగుతుందని దాస్యం వినయ్‌భాస్కర్ బస్తీ బాట పట్టారు. కాలనీల్లో కలియదిరిగారు. అపార్ట్‌మెంట్ల నివాసులను కలుసుకున్నారు. ప్రజలతో ముఖాముఖి సమావేశాలు ఏర్పాటు చేశారు. దీని వల్ల ప్రజలకు, తనకు



మధ్య దూరం ఉండదని, తన సొంత కుటుంబసభ్యుడిలా భావించి తమ సమస్యలను చెప్పుకుంటారని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు వినయ్‌భాస్కర్. ప్రమాదకర రోడ్లు, రవాణాకు ఇబ్బందులు, ట్రాఫిక్ జామ్‌లు, తాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ సమస్యలు.. ఇలా ఏ సమస్య అయినా మార్నింగ్‌వాక్ వల్ల తెలిసివచ్చేది. తన వెంట అధికారులు కూడా ఉండడం వల్ల సమస్యకు గల కారణాలు, పరిష్కార మార్గాలు విశ్లేషించి ప్రజల కష్టాలు తీర్చారు.


అంతేకాదు. ఎవరికైనా చివరి మజిలీ బాగుండాలని కోరుకుంటారు. మహానగరమైన వరంగల్ పట్టణంలో శ్మశానవాటికలను అభివృద్ధి చేయడమే కాకుండా అంతిమయాత్ర కోసం వాహనాలను సమకూర్చారు. చావుకూ పెళ్లిలా ఖర్చు చేసి అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశ్యంతో స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకుని తక్కువ ఖర్చుతో దహన కార్యక్రమాలు జరిగేలా చేశారు.

## సాఫ్ట్‌వేర్ కొలువులకూ నెలవు

విద్యాపరంగా, వసతుల పరంగా హైదరాబాద్ సరసన నిలిపేందుకు ట్రైసిటీలో నిరంతరం కసరత్తు జరుగున్నదనే చెప్పాలి. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధే అందుకు నిదర్శనం. ఐటీ పరంగా బెంగళూరు స్థాయిలో నిలిచిన హైదరాబాద్‌కు అనేక సాఫ్ట్‌వేర్ కంపెనీలు వచ్చాయి. దీని వల్ల బెంగళూరు, చెన్నయ్ కోల్‌కతా లాంటి మహానగరాలకు వెళ్లాల్సిన బాధ మన రాష్ట్ర సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు తప్పిందనే చెప్పాలి. ఇప్పుడు వరంగల్ పట్టణం కూడా హైదరాబాద్ మాదిరే సాఫ్ట్‌వేర్ పరంగా అభివృద్ధి చెందుతోంది. టీఆర్ఎస్ ప్రభుత్వ కృషివల్ల ఐటీహబ్ ఏర్పాటు కావడంతో జెన్‌ప్యాక్, టెక్‌మహీంద్రా సహా ఐదారు కంపెనీలు ఇక్కడ తమ బ్రాంచీలను ఏర్పాటు చేశాయి. దీని వల్ల వరంగల్, హన్మకొండ, కాజీపేట పట్టణాలకు చెందిన యువతే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన సుమారు రెండు వేల మంది గ్రాడ్యుయేట్లకు ఇక్కడే సాఫ్ట్‌వేర్ కొలువులు దక్కాయి. దీని వల్ల ప్రయాణభారం తప్పింది. సొంతగడ్డపై ఉద్యోగం చేయడమంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి.





## సామాన్యుడు ఎమ్మెల్యే అయితే..

సామాన్యుడు ఎమ్మెల్యే అయితే ఎలా ఉంటుందనడానికి నిలువెత్తు ఉదాహరణే మన దాస్యం వినయ్ భాస్కర్. నిరుపేద బడుగు, బలహీనవర్గాల వారందరికీ సంక్షేమ ఫలాలు దక్కాలన్నది ఆయన తాపత్రయం. ఇల్లు, పింఛను, వైద్య సహాయం, కల్యాణలక్ష్మి కట్నం, స్వయం ఉపాధికి ఊతం, ప్రతిభ గల వారికి ఉద్యోగం, నైపుణ్యం గల వారికి అవసరమైన యంత్ర సహాయం.. ఇలా ఎవరికి ఏది అవసరమో వినయన్నకు తెలిసినంత మరొకరికి తెలియదనడంలో సందేహం లేదు. ఎందుకంటే.. పార్టీ కార్యకర్తలు, వినయన్న బృందం సభ్యులు గల్లీగల్లీలో ప్రతి కుటుంబంతో టచ్‌లో ఉంటారు. ఎవరి స్థితిగతులు ఎలాంటివో తెలుసుకుని ఉంటారు. అర్హులైన వారికి అవసరమైన సాయం అందజేయాలని వినయ్‌భాస్కర్‌కు ఫీడ్‌బ్యాక్ యిస్తుంటారు. ఆ పరిస్థితులను మరోసారి పరిశీలించి వినయన్న స్వయంగా నిర్ణయం తీసుకుంటారు. అందువల్లే వినయన్న అందరివాడయ్యారు. సూర్యుడు ఇంటింటికి వెలుగునిచ్చినట్టే... ఈ వినయ భాస్కరుడు ఇంటింటికి ఆశాదీపమయ్యారు.




S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



## విద్యార్థులు రాణించాలని..

ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలనే ఉద్దేశ్యంతో ప్రతి విద్యార్థికి ఎగ్జామ్‌కిట్స్ అందజేశారు వినయ్‌భాస్కర్. పరీక్షల సమయంలో విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేయించి, ప్రత్యేక తరగతుల నిర్వహణకు అవసరమైన తోడ్పాటునందించారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లా నంబర్‌వన్‌గా నిలవాలనేది ఆయన తపన. ప్రతి నిరుద్యోగి అవసరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉద్యోగం సాధించాలనే ఆలోచనతో వారికి అవసరమైన శిక్షణ ఇప్పించి వారి బంగారు జీవితానికి బాటలు వేశారు వినయన్న.












## చిహ్నాన్ని మారుస్తానంటే ఊరుకుంటాడా?

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రభుత్వ చిహ్నంలో రాజరిక చిహ్నాలు ఉండకూడదని ప్రకటించి ఓరుగల్లు కళాతోరణాన్ని తొలగించాలని ప్రాథమికంగా ప్రకటించారు. కానీ దాన్ని ఎంతమాత్రం సహించని వినయ్‌భాస్కర్.. ప్రభుత్వ నిర్ణయాన్ని తూర్పారబట్టారు. తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకోని వ్యక్తి, చరిత్రపై అవగాహన లేని వ్యక్తి ఓరుగల్లు నిశాన్‌ను చెరిపేయాలని చూస్తే సహించేది లేదని మండిపడ్డారు. ఈ చర్యలను, కుట్రలను తిప్పికొట్టాలని అశేష ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గొలుసుకట్టు చెరువులు, అనేక ఆలయాలను నిర్మించడమే కాకుండా అద్భుతమైన పాలనను అందించిన కాకతీయులను స్మరించుకుంటూ, కీర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వ చిహ్నంలో కాకతీయ కళాతోరణాన్ని పేర్కొన్న కేసీఆర్‌ను ప్రజల మది నుంచి దూరం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకతీయ కళాతోరణాన్ని తీసేస్తే చరిత్ర ద్రోహులుగా మిగిలిపోతారని హెచ్చరించడంతో పాటు మంత్రులను అడుగడుగునా నిలువరిస్తామని ప్రకటించడంతో ప్రభుత్వం ఈ అంశంపై వెనుకడుగు వేసిన విషయం తెలిసిందే.

## ఇలా ఒకటేమిటి...?

తెలంగాణ అస్తిత్వాన్ని, కాకతీయ కళావైభవాన్ని కాపాడడం, ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షించడం, ఆపదలో ఉన్నవారికి చేయూతనందించడం, ఎప్పుడూ ప్రజల మధ్యే ఉండడం... ఇలా ఎన్నో మన దాస్యం వినయ్ భాస్కర్‌లో మంచి లక్షణాలు.. 'పశ్చిమ' ప్రజల జీవితాల్లో వెలుగులను కోరుకుంటున్న ఈ నాయకుడిని సూర్యుడు అని కాకుండా మరేమనాలి?










tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది








www.sandeshtv.in

SANDESH PLUS

# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

# చరిత్ర

నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'



Printed and Published by Kunta Anil Kumar, Sandesh Media House- 9393344405, anil.sandeshtv@gmail.com